పక్కాగా వసతిగృహం మరమ్మతులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సంతపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో మరమ్మతులు పక్కాగా చేపట్టాలని నగర కమిషనర్ జె అరుణ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎస్ షన్మోహన్ ఆదేశాల మేరకు.. మంగళవారం కమిషనర్ సంతపేటలోని బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. వసతి గృహంలో ఫ్లోరింగ్, సీలింగ్ రిపేర్లపై ఇంజినీరింగ్ అధికారులకు సూచనలు ఇచ్చారు. మరుగుదొడ్లను బాగు చేయాలన్నారు. ఎలక్ట్రికల్, పెయింటింగ్ పనులకు సంబంధించి అంచనాల రూపొందించి పనులు వేగంగా చేపట్టాలన్నారు. వసతి గృహం వద్ద పచ్చదనం పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో ప్రారంభమయ్యే లోపల పనులు పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఎంఈ ధనలక్ష్మి, డీఈ వెంకట ప్రసాద్, ఏఈ ఉన్నారు.

భూముల మార్కెట్ విలువలో తేడాలేంటి?

భూముల మార్కెట్ విలువపై అధికారులతో సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గ్రామ, మునిసిపల్ వార్డులలోనూ మార్కెట్ విలువల ప్రతిపాదనను ఆమోదించడమైందని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జేసీ సమావేశం హాల్‌లో జడ్పీ సీఈఓతో కలిసి చిత్తూరు జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిధిలో ఎనిమిది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చిత్తూరు, బంగారుపాళ్యం, నగరి, చిత్తూరురూరల్, కార్వేటి నగరం, పలమనేరు, కుప్పం, పుంగనూరు పరిధిలోని భూముల మార్కెట్ విలువలు సవరించడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ మునిసిపల్ కమిషనర్ కుప్పం, పలమనేరు, పుంగనూరు, నగరి వైస్ ఛైర్మన్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, ప్రతినిధులు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా ప్రజా జడ్పీ సీఈఓ సభ్యులుగా సబ్ రిజిస్ట్రార్లు కన్వీనర్లుగా మార్కెట్ వాల్యూ కమిటీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. జిల్లాలో మొత్తం 736 గ్రామాలకు గాను 133 గ్రామాలలో వ్యత్యాసం ఎక్కువ వున్నా మునిసిపల్ వార్డులలోను మార్కెట్ విలువల ప్రతిపాదనను ఆమోదించడమైందన్నారు. ఈ గ్రామాలలో భూముల బహిరంగ మార్కెట్ విలువలకు రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువలకు వ్యత్యాసం అధికంగా ఉందన్నారు. ఈ విలువలను కమిటీ కూలంకుషముగా పరిశీలించి ప్రాథమిక ఆమోదం తెలిపిందని, సదరు మార్కెట్ విలువల పతిపాదను వెబ్ సైట్‌లో, స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో నోటీసు బోర్డు నందు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

కావున ప్రజలందరూ సదరు మార్కెట్ విలువల పెంపుపై ఎటువంటి అభ్యంతరాలున్నా సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయా లందు గానీ, జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయం చిత్తూరు నందు ఈనెల 30 లోగా తెలియజేసిన యడల పరిశీలించి కమిటీ ముందు వుంచబడు తుంది. ఈనెల 30 వరకు సంభందిత విలువలకు మార్కెట్ విలువలకు తుది ఆమోదము తెలుపుతుం దని తెలిపారు. పెంచిన మార్కెట్ విలువలు జూన్ 1 నుండి అమలులోనికి రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాస రావు, జెడ్‌పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు, బంగారుపాళ్యం, నగరి, చిత్తూరురూరల్, కార్వేటినగరం, పలమనేరు, కుప్పం, పుంగనూరు, సబ్ రిజిస్ట్రార్లు, టిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ వేగవంతం చేయండి: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములను సేకరించాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ సమావేశం హాల్‌లో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనా సుహాని, జియండిఐసి జి.చంద్రశేఖర్, డిఆర్‌డిఎ పిడి తులసి లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పుంగనూరు, పలమనేరు ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి 2 వేల ఎకరాల భూమిని జులైలోపు గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రానిక్, టెక్స్‌టైల్స్ వంటి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా, వాటికి సంబంధించి రోడ్లు, నీటి పైపు లైన్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నైపుణ్యం కలిగిన యువతకు వసతి, రవాణా వంటి సౌకర్యాలు కల్పించేలా ఉండాలన్నారు. నైపుణ్యం లేని యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజ్యలక్ష్మి, స్కిల్ డెవలప్‌మెంట్ మేనేజర్లు గుణశేఖర్ రెడ్డి, సరితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

జులై మొదటి వారానికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి

జులై మొదటి వారానికి మున్సిపాలిటీ, అర్బన్ పరిధిలో నిర్మించిన టిడ్కో ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించుటకు అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నుంచి శిక్షణ కలెక్టర్ మేఘ స్వరూప్ తో కలిసి చిత్తూరు, పలమనేరు, పుంగనూరు, నగరి, మున్సిపల్ కమిషనర్ల, టిడ్కో అధికారులతో టిడ్కో లేఅవుట్లలో జరుగుతున్న పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు, పుంగనూరు పట్టణ పరిధిలోని గృహాలకు, అర్హులైన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవరత్నాల పథకంలో భాగంగా పేదలందరికీ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్‌కి తరలించి వర్మీ కంపోస్ట్ ఎరువులుగా తయారు చేసి రైతులకు అమ్మి ఆదాయాన్ని పెంచుకోవడానికి మున్సిపల్ కమిషనర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

పాలతో అధిక ఆదాయం

పాలతో అధిక ఆదాయం వస్తుందన్న సమాచారాన్ని పాడి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ సమావేశ హాల్‌లో శిక్షణ కలెక్టర్ మేఘ స్వరూప్‌తో కలిసి శాంతిపురం, వి.కోట, రామకుప్పం మండలాలలో పాల ఉత్పత్తి పెంపొందించుటకు డివిజనల్ కోఆపరేటివ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువలో బాగంగా శాంతిపురం, వి.కోట, రామకుప్పం మండలాల పరిధిలోని గ్రామాలలో గతంలో 74 పాల సేకరణ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, అదనంగా మరో 27 పాల సేకరణ కేంద్రాలను ప్రారంభించారని, మండలాల పరిధిలోని గ్రామాలలో పాడి రైతులను గుర్తించి ఏపీఎంలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని పాడి రైతులతో మాట్లాడి పాల ఉత్పత్తిని పెంచడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి తులసి, డివిజనల్ కోఆపరేటివ్ అధికారి రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర జలశక్తి బృందం

ఉపాధి కూలీలతో జలశక్తి బృందం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కేంద్ర జలశక్తి బృందం సభ్యులు జిల్లాలో రెండో రోజు కార్వేటి నగరం, పెనుమూరు, యాదమరి మండలాల్లో కేంద్ర జలశక్తి బృందం సభ్యులు సచిద్ర కుమార్ పట్నాయక్, డా.సోమరేంద్ర సింగ్ పర్యటించారు. మంగళవారం ఉదయం కేంద్ర జలశక్తి బృందం సభ్యులు ముందుగా కార్వేటినగరం మండలం అన్నూరు పంచాయతీ నందు అవెన్యూ ప్లాంటేషన్‌ను అనంతరం మండల కేంద్రం నందు ప్రభుత్వ ఐటిఐ, బాలుర వసతి గృహంలో రూఫ్ లెవల్, రీఛార్జ్ స్ట్రక్చర్ పరిశీలించారు. అనంతరం పెనుమూరు మండలం గుత్త వాండ్లవురు గ్రామపంచాయతీలో ఉద్యాన పంటలను, యల్‌కెపి వూరు పంచాయతీ నందు అమృత సరోవర్ చెరువును పరిశీలించారు. మధ్యాహ్నం యాదమరి మండలం, బుడితిరెడ్డి పల్లి పంచాయతీలో అమృత సరోవర్ చెరువు పనులను, జంగవాండ్ల పల్లి పంచాయతీలో సప్లై ఛానల్‌లను, పూర్తైన అమృత సరోవర్‌లో భాగంగా చేపట్టి పూర్తి అయిన చెరువును పరిశీలించారు. పెనుమూరు, కార్వేటినగరం, యాదమరి మండలంలో 31 మార్చి 2021 నుంచి ఇప్పటి వరకు జలశక్తి అభియాన్ కింద పనులు చేపట్టినట్లు, డ్వామా పిడి గంగా భవానీ వివరించారు. కేంద్ర బృందం సభ్యుల వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శంకర్ బాబు, డిడి గ్రౌండ్ వాటర్ గోవర్ధన్ రెడ్డి, ఎపిడి సునీల్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి-నగరి: వేసవి వచ్చిందంటే పాఠశాలలకు సెలవులు రావడంతో చిన్నారులంతా క్రీడా మైదానాలకే పరిమితమైపోతారు. ఇటువంటి సమయంలో ఆయా క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ చూపగలిగిన వారిని గుర్తించి వెలుగులోకి తీసుకువచ్చే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా శాప్ ఆధ్వర్యంలో వేసవిలో ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం పరిపాటి. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిర్వహించే వేసవి శిక్షణకు ఈ ఏడాది స్థానిక క్రీడా వికాస కేంద్రం (కేవీకే) మైదానం కొత్త హంగులతో సిద్ధమైంది. క్రీడాకారులకు మంత్రి ఆర్కే రోజా ప్రత్యేక చొరవ చూపడంతో నూతన రంగులతో కేవీకే క్రీడా ప్రాంగణం కళకళలాడుతోంది. శిక్షణకు తగిన విధంగా క్రికెట్ నెట్ ప్రాక్టీస్ పిచ్, హ్యాండ్‌బాల్ కోర్టు, ఇండోర్ టెన్నిస్ కోర్టు, టేబుల్ టెన్నిస్ కోర్టు, చెస్, క్యారంబోర్డ్ రూమ్స్ ప్రత్యేక హంగులతో సిద్ధంగా ఉంది. ఆటాడుకుందాం..రా అంటూ క్రీడా మైదానం క్రీడాకారులను ఆనందంగా ఆహ్వానిస్తోంది. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో హ్యాండ్ బాల్, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, వ్యాయామ క్రీడలు, జిమ్, కరాటే, కబడ్డీ, చెస్, యోగా, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో నియోజకవర్గంలోని విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించనున్నారు. చదువుల్లో అలసిన విద్యార్థులకు వేసవి సెలవుల్లో ఆయా క్రీడా మైదానాల్లో ఏర్పాటుచేసిన క్రీడా శిక్షణ శిబిరాలు శిక్షణతో పాటు ఆనందాన్ని కలిగించనున్నాయి. శిక్షణతో పాటు గ్రామీణ స్థాయిలో నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తించి వారికి బంగారు భవిష్యత్తును కల్పించనున్నారు. బుధవారం ప్రారంభమయ్యే ఈ క్యాంప్ జూన్ 7వ తేది వరకు కొనసాగనుంది.

నేడు ప్రారంభించనున్న మంత్రి: వేసవి క్రీడా శిబిరాన్ని బుధవారం ఉదయం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా ప్రారంభించి క్రీడాకారులకు అందుబాటులోకి తేనున్నారు. అనంతరం తన ఛారిటబుల్ ట్రస్టు ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో టాపర్స్‌కు పురస్కార, ప్రోత్సాహక బహుమతులు అందించనున్నారు.

టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం

రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న నగర కమిషనర్

నగర కమిషనర్ జె అరుణ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరపాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని నగర కమిషనర్ జె అరుణ చెప్పారు. మంగళవారం కమిషనర్ గిరింపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. డాక్యుమెంటేషన్ ప్రక్రియ, రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై రిజిస్ట్రేషన్ అధికారులు, లబ్ధిదారులతో చర్చించారు. టిడ్కో గృహాలను లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చే ప్రక్రియను తప్పులు లేకుండా, వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధి పూనేపల్లిలోని టిడ్కో గృహాలకు సంబంధించి 365 చదరపు అడుగుల గృహాలు 87 మందికి, 430 చదరపు అడుగుల గృహాలు 181 మందికి బ్యాంకుల నుంచి 90 శాతం రుణాలు అందాయన్నారు. రుణాల మంజూరు ప్రక్రియ పూర్తి కావడంతో సదరు లబ్ధిదారుల పేరుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు చెప్పారు. మంగళవారం 25 మందికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు వివరించారు. మిగిలిన లబ్ధిదారులకు గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయించాలని, లబ్ధిదారులను సమన్వయం చేసుకోవాలని మెప్మా, వార్డు సంక్షేమ కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ రహమ్మతుల్లా, ఏసీపీ రామకష్ణుడు, సీఎంఎం గోపి, టిడ్కో ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు.

జేఎల్ఎం పవన్ చికిత్స పొందుతూ మృతి

• విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం • జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బంధువుల ధర్నా

ప్రజాశక్తి-యాదమరి: విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ఘాతానికి గురైన జేఎల్ఎం పవన్ చికిత్స పొందుతూ మృతి సంఘటన యాదమరిలో మంగళవారం చోటుచేసుకుంది. బంధువుల వివరాలకు మేరకు...యాదమరి సచివాలయంలో జేఎల్ఎంగా పనిచేస్తున్న పవన్ స్థానికంగా విద్యుత్ లైన్ల మరమ్మత్తులకు లైన్‌మెన్ విద్యుత్ అధికారుల వద్ద ఎల్సీ అనుమతులు తీసుకొని, విద్యుత్ స్తంభం ఎక్కిన సమయంలో కరెంటు ఆన్ చేయడంతో పవన్ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో లైన్‌మెన్, విద్యుత్ శాఖ ఏఈ గుర్రప్ప పవన్‌ను హుటాహుటిన వేలూరు సిఎంసికి తరలించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పూర్తి వివరాలు సేకరించారు. విద్యుత్ అధికారులు పవన్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తమ తప్పిదంతో ప్రమాదం జరిగిందని, కాంపన్‌జేషన్‌గా వైద్య ఖర్చులు తామే భరిస్తామని పవన్ కుటుంబసభ్యులకు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. అనంతరం వేలూరు సిఎంసిలో చికిత్స పొందుతూ ప్రాణాపాయంలో ఉన్న జేఎల్ఎం పవన్ తరపున సకాలంలో బిల్లు చెల్లించకపోవడంతో సిఎంసి హాస్పిటల్ సిబ్బంది అతన్ని

డిశ్చార్జ్ చేశారు. దీంతో తిరుపతిలోని రమాదేవి హాస్పిటల్లో అతనికి కుటుంబీకులు చికిత్స అందిస్తున్న క్రమంలో పవన్ మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న అతని తల్లి షాక్‌కు గురై ఆమె మృతి చెందింది. చికిత్స పొందుతూ పవన్ మృతి చెందటంతో విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ పవన్ శవంతో కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగి తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.

శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో...

ఆపరేషన్లు 'బంద్'

- వారం రోజులుగా మూతపడ్డ 'ఓటీ'
- కేసులన్నీ తిరుపతికి రెఫర్
- 'నాడు-నేడు' నిర్మాణాల్లో తీవ్ర జాప్యం
- పట్టించుకోని జిల్లా వైద్యాధికారులు

పేదల పెన్నిధి పెద్దాస్పత్రి(ఏరియా ఆసుపత్రి)లో ఆపరేషన్లు 'బంద్'.. అదనపు గదుల నిర్మాణం.. మరమ్మతుల్లో జాప్యం వెరసి..ఏరియా ఆసుపత్రి వార్డులు చాలా వరకు ఉరుస్తున్నాయి. ముఖ్యంగా ఆపరేషన్ థియేటర్, దాని అనుబంధ గదులన్నీ పెయింట్ పెచ్చులూడి ఉరుస్తుండడంతో అన్ని రకాల ఆపరేషన్లను వైద్యాధికారులు వారం రోజులుగా నిరవధికంగా వాయిదా వేయాల్సిన పరిస్థితి. దీంతో కేసులన్నింటినీ తిరుపతికి రెఫర్ చేస్తుండడంతో పేదరోగులు ఇబ్బంది పడుతున్నారు. పెద్దాస్పత్రిలో ఇంత జరుగుతున్నా జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

'కొండ నాలుకకు మందేస్తే..ఉన్న నాలుక ఊడిందన్న' చందాన తయారైంది ఏరియా ఆసుపత్రి పరిస్థితి. నాడు-నేడు పనుల్లో భాగంగా ఆసుపత్రిలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణం, మరమ్మతు పనుల్లో జాప్యం జరుగుతుండడంతో అసలుకే మోసం వచ్చింది. రెండో అంతస్తులో అదనపు గదులు నిర్మాణం చేపట్టడం వల్ల మొదటి అంతస్తులోని అన్ని వార్డుల్లో పెచ్చులూడి ఉరుపు మొదలైంది. కొన్ని వార్డులను వైట్ ప్రేమర్ వేసి ఉరుపును అదుపు చేసినా ఆపేరేషన్ థియేటర్, దాని అనుబంధ గదుల్లో మాత్రం ఉరుపు ఆగని పరిస్థితి. దీంతో రెండో అంతస్తులో క్యూరింగ్ కోసం వాడుతున్న నీళ్లు మొదటి అంతస్తులో ఉన్న ఆపరేషన్ థియేటర్ లోకి లేకేజీల రూపంలో చొచ్చుకొస్తున్న పరిస్థితి. అంతేకాకుండా ఆపరేషన్ థియేటర్ పైకప్పు నుంచి పెయింట్ పెచ్చులూడి పడుతుండడంతో సర్జరీ సమయంలో రోగులకు ఇన్ఫెక్షన్లు వస్తున్నాయి. దీంతో చేసేదేమీ లేక వైద్యులు ఆపేరేషన్లను నిరవధికంగా వాయిదా వేయాల్సిన దుస్థితి తలెత్తింది. అదేవిధంగా ఆసుపత్రి మరమ్మతు పనుల్లో భాగంగా ఆపరేషన్ థియేటర్‌కు ఏసీ, నీటి వసతిని తొలగించారు. దీంతో ఉక్కపోతల మధ్య వైద్యులు సర్జరీలు చేయాల్సిన పరిస్థితి. సుమారు రూ.12 కోట్ల వ్యయంతో ఆసుపత్రిలో అభివద్ధి పనులు జరుగుతున్నాయి. ఇటీవలే అన్ని వార్డులకు మరమ్మతులు చేసి పెయింట్ వేశారు. అయితే రెండు నెలలు కూడా గడవకముందే పెయింట్ ఊడిపోతుండడంతో ఆపరేషన్ థియేటర్‌ను మూసేయాల్సి వచ్చింది. సాధారణంగా ఏహెచ్లో రోజుకు గరిష్టంగా పది ఆపరేషన్లు వరకు జరుగుతుంటాయి. వీటిలో సిజేరియన్ ఆపరేషన్లు అధికంగా జరుగుతుండగా, ఆ తర్వాత కు.ని ఆపరేషన్లు, ఆ తర్వాత సాధారణ సర్జరీలు జరుగుతుంటాయి. అయితే వారం రోజులుగా ఆపరేషన్ థియేటర్‌ను మూసివేయడంతో కేసులన్నింటినీ తిరుపతికి రెఫర్ చేస్తున్నారు. అదనపు ఆపరేషన్ థియేటర్ పూర్తి కావడానికి మరో నెలన్నర రోజులైనా పట్టేలా ఉండడంతో పెద్దాస్పత్రికి వచ్చే పేద రోగుల పరిస్థితి ఏంటో అర్థం కానీ పరిస్థితి. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను సత్వరమే పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

కొత్త ఓటీ కోసం ప్రతిపాదన పంపాం: డాక్టర్ విజయలక్ష్మి, ఏహెచ్ సూపరింటెండెంట్

ఏరియా ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్‌ను ఇన్ఫెక్షన్ కారణంగా మూసివేసిన మాట వాస్తవమే. పెయింట్ పెచ్చులూడి పడుతుండడంతో సర్జరీ సమయంలో రోగులకు ఇన్ఫెక్షన్లు ఏర్పడుతున్నాయి. దీంతో ఆపరేషన్లు వాయిదా వేశాం. కొత్త ఆపరేషన్ థియేటర్ ను వెంటనే పూర్తి చేసి ఇవ్వాలని కలెక్టర్ కు నివేదించాం.

'విక్కీ'కి వినూత్నంగా అంతిమ సంస్కారాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

సహజంగా మనిషికి అంతిమ సంస్కారాలు చేస్తుంటాం.. అయితే పెంపుడు కుక్క మరణాన్ని జీర్ణించుకోలేని ఆ యజమాని అచ్చం మనిషి అంతిమయాత్ర జరిపినట్లుగా అట్టహాసంగా నిర్ణయించారు. మానవీయ విలువలు మంటగలిసిపోతున్న నేటి కంప్యూటర్ యుగంలో మూగజీవుల పట్ల అతనికి ఉన్న ప్రేమ, ఆయనిచ్చే ప్రాధాన్యత వెలకట్టలేనిది. తాను పెంచుకున్న కుక్కకు వెటర్నరీ వైద్యుల అందించిన వైద్యం వికటించి మృతి చెందడంతో న్యాయ పోరాటానికి సైతం దిగడం పలువురిని ఆశ్చర్యం గొల్పింది. ఆసక్తిదాయకమైన ఈ సంఘటన తిరుపతిలో చోటు చేసుకుంది. ఆ ఘటన పూర్తి వివరాలు...

తిరుపతి శ్రీనివాసపురంలోని బ్లిస్ హోటల్ సమీపంలో నివశిస్తున్న తాళ్లపాక దాము కొంత కాలంగా డాల్ఫేయన్ జాతికి చెందిన ఓ కుక్కను అపురూపంగా పెంచుకుంటున్నాడు. విక్కీ అని పేరుపెట్టి ముద్దుగా చూసుకునేవాడు. ప్రస్తుతం దాని వయస్సు 3 సంవత్సరాలు 4 నెలలు. నెల వారీ వైద్య పరీక్షల్లో భాగంగా వెటర్నరీ ఆసుపత్రికి తీసుకెళ్లడం పరిపాఠి. ఇటీవల వెటర్నరీ ఆసుపత్రిలో పని చేసే అటెండరు టి.అయ్యోరయ్య సాధారణ చెకప్‌లో బాగంగా దాము ఇంటికి వెళ్లి, తాను వెటర్నరీ ఆస్పత్రి నుంచి వస్తున్నానని చెప్పి, ఆయన పెంపుడు కుక్క విక్కీకి ఓ ఇంజక్షన్ ఇచ్చాడు. రెండు రోజుల తర్వాత కుక్కకు వెనక రెండు కాళ్లు పని చేయకపోవడంతో పాటు కుక్క రంగు మారింది. దీన్ని గమనించిన యాజమాని విక్కీని వెటర్నరీ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ వైద్యులు కుక్కను పరిశీలించి, దీనికి రాబీస్ వ్యాధి సోకిందని, పైగా క్యాన్సర్ కూడా ఉందని, దీన్ని ఎవ్వరు తాకవద్దని,

కుక్కచావుకు వైద్యులపై న్యాయపోరాటం

ఈ కుక్కను మెరిసీ కిల్లింగ్ చేయాలని సూచించారు. వారి ధోరణి పట్ల అనుమానం వచ్చిన యాజమాని అందుకు నిరాకరించి, కుక్కను తీసుకుని చెన్నయ్‌లోని ఓ ఆసుపత్రిలో చూపించారు. అక్కడ వైద్యులు పలు పరీక్షలు చేసి, కుక్కకు ఇటీవల వేసిన ఇంజక్షన్ వల్ల ఇలా అయ్యిందని, ఎలాంటి అనుభవం లేని వ్యక్తి ఇంజక్షన్ వెన్నుపూసకు వేయడంతో పెరాలసిస్‌లా వచ్చిందని, పరిస్థితి చేయదాటి పోయిందన్నారు. అక్కడ వైద్యులు ఇచ్చిన రిపోర్టుతో యాజమాని జిల్లా కలెక్టరుకు, తిరుపతి ఎంపికి, ఈస్టు పోలీసు స్టేషన్ సిఐకు వెటర్నరీ వైద్యులు, సిబ్బంది, ఆ కళాశాల డీన్ తదితరులపై ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టరు విచారణ చేయాలని సూచించారు. ఇంతలో ప్రేమగా పెంచుకున్న విక్కీ మంగళవారం ఉదయం మృతి చెందింది. దీంతో కన్నీటిపర్యంతం అయిన యజమాని, కుటుంబ సభ్యులు కుక్క మృతదేహాన్ని బాడీ ఫ్రీజర్‌లో ఉంచి బంధువులకు సమాచారం ఇచ్చారు. మనుషులకు చేసేలా కుక్కకు కూడా సాంప్రదాయబద్ధంగా దహన సంస్కారాలు చేసేందుకు పూనుకున్నాడు. కుక్క మృతి విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని, పోస్టుమార్టం నిమిత్తం కుక్క మృతదేహాన్ని వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి, మృతదేహాన్ని యజమానికి అప్పగించడంతో డ్రమ్స్, పలకల మధ్య ఊరేగింపుగా విక్కీ మృతదేహానికి సాంప్రదాయ పద్ధతిలో దహస క్రియలు పూర్తి చేశారు. పోస్టుమార్టం రిపోర్టుతో న్యాయపోరాటానికి దిగుతానని యాజమాని ప్రకటించడం గమనార్హం. మూగిజీవి మృతి పట్ల న్యాయపోరాటానికి దిగుతున్న ఆయన తీరు పలువుర్ని ఆలోచింప చేసింది.

కరెంట్ కోతలతో ప్రజల ఇక్కట్లు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: వైసీపీ ప్రభుత్వ హయాంలో కరెంటు కోతలు, విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని స్థానిక టిడిపి నేతలు అన్నారు. మంగళవారం గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో కరెంటు సబ్ స్టేషన్ దగ్గర కరెంటు కోతలు, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని మండల అధ్యక్షులు బి.స్వామిదాస్ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేష్, దేవసుందరం, శ్రీధర్ యాదవ్, కోదండరెడ్డి, మునిరాజ యాదవ్, శివ ప్రసాద్, చిట్టిరెడ్డి, హరి ప్రకాష్, జ్యోతియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: స్థానిక సబ్‌స్టేషన్ ఎదుట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం

లో రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన కరెంటు కోతలు, విద్యుత్ ఛార్జీలు పెంపునకు వ్యతిరేకంగా మంగళవారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంగ్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ఎం జనార్దన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గుట్టను చదును చేయడం ఆపాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: మండలంలోని ఆముదల రెవెన్యూ ఎల్ఎన్ పురం గ్రామం సమీపంలో 237 సర్వేనెంబర్ ప్రక్కనున్న గుట్టను చదును చేయడం ఆపాలని గ్రామస్తులు మంగళవారం కోరారు. ఎల్ఎన్ చెరువు నుంచి పుల్లయ్య గుంటకు వచ్చే చెరువు కాలువలను, గుట్టను ఓ వ్యక్తి చదును చేస్తున్నట్లు గ్రామస్తులు అర్జీ రూపంలో రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ కొన్ని ఏళ్లగా జీవనాధారంగా ఉన్న అడవిని ఇలా అక్రమంగా చదును చేస్తే ఎలా అని కోరారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి సదురు గుట్టను చదును చేయడం ఆపి ప్రజలకు న్యాయం చేయాలని తెలుపుతున్నారు. విలేజ్ సర్వేయర్ శివకుమార్‌ను గ్రామస్తులు ప్రశ్నించగా ఈ భూమి పట్టా భూమి అని, ఎక్కడా అక్రమాలు జరగలేదని గ్రామస్తులకు సర్వేయర్ తెలిపారు. దీంతో రెవెన్యూ అధికారులు స్పందించి నిజా నిజాలను తేల్చకపోతే ఆందోళన చేపడతామని గ్రామస్తులు ఆవేదన చెందారు.

వైభవంగా గంగమ్మ జాతర

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం గ్రామంలో గంగమ్మ జాతర వేడుకలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ఇంటింటి నుంచి గ్రామ వీధుల్లో వాయిద్యాల నడుమ మహిళలు అంబళ్ళను తీసుకొచ్చి గంగమ్మ ముందు ఏర్పాటుచేసిన డ్రమ్ములలో పోసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గరిగెతో గ్రామ వీధుల్లో ఊరేగించారు. భక్తులు గంగమ్మకు కుంభకూడు వేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ధర్మకర్త రామసామి శేఖర్ మొదలి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండలంలోని బొమ్మయపల్లి పంచాయతీ వజ్రాల పురం బోయకొండ గంగమ్మ జాతర మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గంగమ్మకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టి సుందరంగా అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనం గావించారు. అలాగే మండల కేంద్రంలోని బంగారుపాళ్యంలో గంగమ్మ జాతర అత్యంత వైభవంగా జరిగింది. మండల కేంద్రంలోని ముత్యాలమ్మను అతి సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం గావించారు. బోయకొండలో జిఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత ఈశ్వర్ నాయుడు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే పేదల సంక్షేమం

ప్రజాశక్తి-రామకుప్పం: టిడిపి పాలనలోనే ఎస్సీ, ఎస్టీలకు సంక్షేమ ఫలాలు విరివిగా అందాయని ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మునుస్వామి, పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, కార్యదర్శి నరసింహులు తెలిపారు. మంగళవారం మండల పరిధి చిక్కపల్లి తండా, ననియాల తాండ గ్రామపంచాయతీలలో నిర్వహించిన రచ్చబండ సభల్లో వారు మాట్లాడుతూ గిరిజన తండాలకు బీటీ రోడ్లు, తాండాల్లో సీసీ రోడ్లు, ప్రతి తండాలో పాఠశాలలు, రక్షిత తాగునీటి పథకాల నిర్మాణం చేపట్టింది. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా యువతకు విరివిగా స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు అందించింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క అభివద్ధి పని కూడా ముందుకు సాగడం లేదన్నారు. టిడిపి పాలనలో అవినీతి రహిత పారదర్శకమైన అభివద్ధి జరిగిందని, పట్టణాలు గ్రామాలు అని తారతమ్యం లేకుండా ప్రతిచోట మౌలిక వసతుల కల్పనకు టిడిపి పాలకులు పెద్దపీట వేశారన్నారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు విశ్వనాథ్, జేయి, మనోహర్, కామరాజనాయక్, గజేంద్ర, శేఖర్ నాయక్, రాజ్, బాబు, రమేష్ ,కుమార్ నాయక్, శివాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోపై విచారణ జరిపి నగదు రికవరీ చేయాలి

ప్రజాశక్తి-పలమనేరు: ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడిన పెద్దపంజాణి మండలం ఎంఈఓ హేమలత, ఆమె బినామీ హరి ప్రసాద్‌పై ప్రత్యేక కమిటీ తో సమగ్ర విచారణ జరిపి పూర్తిగా వారిని విధుల నుంచి తొలగించి అవినీతి సొమ్మును రికవరీ చేయాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ బృందం డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లి పంచాయతీలో గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటే గౌడకు అవినీతి ఎంఈఓ, ఆమె బినామీ హరిప్రసాదులపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ మానవ హక్కుల జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం బందం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు- నేడు పనులలో పెద్దపంజాణి మండలం ఎంఈఓ భారీగా అవినీతికి పాల్పడడం చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యతను పెంచి కనువిందు కలిగే విధంగా ఉండాలని కోరుకుంటున్న సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు తూట్లు పొడిచే అవినీతి అధికారులను పూర్తిగా విధుల నుంచి తొలగించాలని కోరారు. భావితరాలకు విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి దిశా నిర్దేశాలు చేసేవారిని తయారు చేయాల్సింది పోయి ధనార్జనే ధ్యేయంగా పనిచేసేవారు అలాంటి విలువైన విధులలో పని చేయడం భావ్యం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అధికారులతో పటిష్టమైన కమిటీ వేసి ప్రజాధనాన్ని రికవరీ చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని, అవినీతికి పాల్పడిన ఎంఈఓ, బినామీ హరిప్రసాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయంపై విచారణ జరుగుతున్నదని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో పార్థసారథి, సుబ్రహ్మణ్యం, రాజశేఖర, మణి, గంగప్ప, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

● రూరల్ మండలంలోని కొలమాసనపల్లి సచివాలయంలోని సాకేపూరు, బేలుపల్లి క్రాస్, కూర్మాయి, మారుమూరు, దుగ్గినవారిపల్లి గ్రామాలలో జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులుతో కలిసి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా మీ గడప వద్దకే మీ వద్దకే కార్యక్రమం ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ నిర్వహించి 460 గృహాలను సందర్శించారు. మారుమూరు గ్రామానికి చెందిన టీడీపీ నేత జయప్ప ప్రభుత్వ పరిపాలన పట్ల ఆకర్షితులై వైసీపీలోకి ఎమ్మెల్యే సమక్షంలో చేరారు.

48 గంటల్లో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జగనన్నకు చెపుదాం కార్యక్రమానికి ప్రజల తెలియజేసిన ఫిర్యాదులకు సంబంధించి 48 గంటల్లోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తేలిపారు. మంగళవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ సమావేశంలో డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి జిల్లా పరిషత్, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ, పశుసంవర్ధక, విద్యుత్తు, సివిల్ సప్లై, ల్యాండ్ సర్వే, జిల్లా పంచాయతీ శాఖల అధికారులతో జగనన్నకు చెపుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెపుదాం అనే కార్యక్రమాన్ని ఇటీవల ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జగనన్నకు చెపుదాం కార్యక్రమమునకు చిత్తూరు జిల్లా నుండి 55 మంది తమ సమస్యల గురించి చెప్పుకోవడం జరిగిందని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు జగనన్నకు చెపుదాం వెబ్ సైట్ ను పరిశీలించాలని, మీ శాఖలకు సంబంధించి సమస్యలు ఉంటే 48 గంటలలో తగిన చర్యలు తీసుకోని పరిస్కారించాలన్నారు. ఫిర్యాదుదారులకు సరైన జవాబుకు సంబంధించి సమాచారాన్ని తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికా రిణి లక్ష్మి, డీఎస్ఓ శంకరన్, డిఎల్‌డిఒ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ పాయింట్ నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి-పలమనేరు: జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్, మెటీరియల్ క్వాలిటీ టెస్టింగ్‌పై అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ పి.వెంకటరమణా రెడ్డి పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, పెద్ద పంజాణి మండలాలలోని ఎంఈఓలకు, జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్ హెడ్ మాస్టర్స్, నాడు-నేడు ఇంజినీర్, వెలుగు ఎపిఎంలకు మండల జగనన్న విద్యా కానుక మండల ఇన్‌ఛార్జ్ సభ్యులకు ఎన్ఆర్‌జిఎస్ మీటింగ్ హాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్‌లో మెటీరియల్స్‌ను ఏ విధంగా సెట్ చేసుకోవాలి, ప్రతి రూమ్‌కి ఇద్దరు ఇన్‌ఛార్జ్ లను నియమించి ప్రతి మెటీరియల్‌ను బాగ్ నుంచి వేరు చేసి లెక్క పెట్టాలని, మెటీరియల్స్ క్వాలిటీని 5 శాతం మండల ఇంజినీర్, వెలుగు ఎపిఎంలు టెస్ట్ చేసి వాటిని టెస్టెడ్ ఓకె అని ట్యాగ్ చేయవలెనన్నారు. మెటీరియల్స్‌లో ఏమైనా కొలతలు తేడా ఉంటే వాటిని స్టాక్‌లో చూపించకుండా రిటర్న్ పెట్టవలెనని, ప్రతి రూమ్ కి స్టాక్ రిజిస్టర్స్ మెయింటైన్ చేయవలెనన్నారు. అలాగే నాడు-నేడు పాఠశాలలో ప్రతి వర్క్ ప్రోగ్రెస్‌లో ఉండేలా చూసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంఇఒ లీలా రాణి, గుణశేఖర్, వెలుగు ఎపిఎం మొగిలీశ్వర్, మండల ఇంజినీర్ రూపేష్, వెంకటరమణ, హెడ్ మాస్టర్స్, నాలుగు మండలాల జగనన్న విద్యా కానుక మండల ఇన్‌ఛార్జ్ సభ్యులు పాల్గొన్నారు.

ఒక్కటైన నగరి అబ్బాయి... చైనా అమ్మాయి



ప్రజాశక్తి-నగరి: మున్సిపల్ పరిధి కొత్తపేటకు చెందిన వివిఎస్.కృష్ణన్, లత దంపతుల కుమారుడు వికె పురుషోత్తమన్. బీఈ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసి చైనా దేశం, బెల్జింగ్ లోని బీఎండబ్ల్యు గ్రూప్ ఆసియా లిమిటెడ్‌లో ఉద్యోగిగా వెళ్లాడు. బెల్జింగ్‌కు చెందిన వాంగ్ డిసెంగ్, యాంగ్ కనియింగ్ దంపతుల కుమార్తె అయిన బీఎండబ్ల్యు కంపెనీలో ఫైనాన్షియల్ సర్వీస్‌లో ఉద్యోగిగా ఉన్న డబ్ల్యు. మింగ్ మింగ్‌తో కృష్ణన్‌కు పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్త ప్రేమగా మారింది. తమ తల్లిదండ్రులు, బంధువుల సమ్మతితో పెళ్లి చేసుకోవాలని ఇరువురు నిర్ణయించుకున్నారు. తమ ప్రేమ వ్యవహారం కుటుంబ సభ్యులకు తెలిపారు. సాంప్రదాయ వ్యవహారాల అడ్డు తొలగించుకునే విషయంలో ఇరువురు విజయం సాధించారు. కృష్ణన్ తల్లి, బంధువుల కోరిక మేరకు నగరి పట్టణంలో హిందూ సాంప్రదాయం ప్రకారం వివాహం జరపడానికి వధువు కుటుంబ సభ్యులు పచ్చజెండా ఊపారు. దీంతో చైనా నగరికి విచ్చేసిన అమ్మాయికి వరుని తరపువారు హిందూ సాంప్రదాయం ప్రకారం నలుగు పెట్టి, చీరకట్టి పెళ్లికూతురిలా ముస్తాబు చేయగా స్థానిక ఏజేఎస్ కళ్యాణ మండపంలో వివాహం జరిగింది.

యాజమాన్య పద్ధతులతో సంకరజాతి పేయ దూడల ఉత్పత్తి

ప్రజాశక్తి-యాదమరి: యాజమాన్య పద్ధతులతో సంకరజాతి పేయదూడలు అధిక సంఖ్యలో పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్య తీసుకుంటుందని యాదమరి మండల పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి అమర్ నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదమరి మండలంలో ముద్దు రామాపురం గ్రామంలో పశు సంతతి పరిశీలన కార్యక్రమం యాదమరి మండల పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సంకరజాతి పేయ దూడల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 56 దూడలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పేయ దూడలకు యాజమాన్య పద్ధతులు పాటించి ఆరోగ్యంగా పెంచిన మూడు సంకరజాతి జెర్సీ దూడలు మరియు 8 సంకరజాతి హెచ్ఎఫ్ దూడలను ఎంపిక చేసి ఆ రైతులకు బహుమతులు అందజేశారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త పదక సంచాలకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో పేయ దూడల పెంపకంలో మెలుకువలు ,పాటించాలని నట్టల నివారణ వలన ఉపయోగాలు సరైన సమయంలో టీకాలు వేయించుట గురించి మరియు ప్రభుత్వ పథకాలైన వైయస్సార్ పశు బీమా, రాయితీపై విత్తనాల పంపిణీ గురించి రైతులకు తెలియజేశారు .ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ శ్రీమతి గిరిజ మరియు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు హరి నారాయణ రెడ్డి ,సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రభాకర్, ఉపసంచాలకులు డాక్టర్ పద్మావతి, డాక్టర్ వాసు సహాయ సంచాలకులు డాక్టర్ విజయ మోహన్, డాక్టర్ రసీఫ్, యాదమరి మండలం డాక్టర్ అమర్నాథ్ రెడ్డి మరియు గోపాల మిత్రులు పశు సంవర్ధక శాఖ సహాయకులు పాడి రైతులు పాల్గొన్నారు.

నేడు వేరుశనగ విత్తనాల పంపిణీకి రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-సోమల: సోమల మండలంలోని రైతులకు వేరుశనగ విత్తనాలను బుధ, గురువారాలలో సబ్సిడీపై పంపిణీ కోసం రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల లో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందుకోసం రెండు రోజులు రైతుల వేలిముద్రలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ, మొబైల్ ఫోన్ నెంబర్ తమ వెంట తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేసుకుంటే టోకెన్లు అందజేస్తామని టోకెన్ నెంబర్ల ఆధారంగా రైతులకు విత్తన పంపిణీ ఎప్పుడు చేస్తామో తెలియజేస్తామని, అప్పుడు రైతులు వారికి కేటాయించిన రైతు భరోసా కేంద్రాలలో వేరుశనగ విత్తనాలు పొందవచ్చునని ఆయన తెలిపారు.

జగనన్న విద్యా కానుక కిట్ల నాణ్యత పరిశీలన

ప్రజాశక్తి-సోమల: రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు రానున్న విద్యా సంవత్సరం అందజేయనున్న విద్యా కానుక కిట్లను సోమల జడ్పీ ఉన్నత పాఠశాలలోని స్టాక్ పాయింట్ వద్ద మంగళవారం ఏపి యమ్ శివ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనూష ఇరువురు నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా కానుక సామాగ్రిని నాణ్యతాపరంగా పరిశీలించమని ప్రత్యేక ఉత్తర్వుల కారణంగా తనిఖీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తకాలతో స్నేహం చేయాలి

ప్రజాశక్తి-పలమనేరు: ప్రతి ఒక్కరూ పుస్తకాలతో స్నేహం చేస్తే మానవవికాసం సాధ్యం అవుతుందని మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా. బైక్ యాత్ర చేస్తున్న మంచికంటి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. యాత్రలో భాగంగా మంగళవారం తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి కళామందిరానికి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పుస్తకాలతో స్నేహం చేసేవిధంగా పిల్లలను ప్రోత్సహించాలన్నారు. పిల్లలకు పుస్తకాలు అందించే విషయంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల ఆవశ్యకతను తెలిపే కరపత్రాలను ఆవిష్కరించారు. పుష్ప, తులసినాధం నాయుడు, పలమనేరు బాలాజీలు మంచికంటి వెంకటేశ్వర రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జొన్నవిత్తుల శ్రీరామ చంద్ర మూర్తి, చంద్రశేఖరయ్య, అబుదాలి, గిరిధరమూర్తి, శ్రీపురం శీతారామయ్య, నరేంద్ర, మురళి, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-విజయపురం: మండలంలోని జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని జెసి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో జెసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గృహ నిర్మాణానికి ఎన్ఎస్14 మంది, బిబిఎల్ 43, బిఎల్ 230, మోల్డింగ్ రూమ్ లెవెల్ 84, మోల్డింగ్ పూర్తయిన వాళ్లు 25, నిర్మాణం పూర్తి అయిన వాళ్లు మొత్తం 354 మంది ఉన్నారు. మండలంలో 66 శాతం పూర్తి అయినట్లు తెలిపారు. అంచనాల వారీగా ఆన్లైన్లో అప్లోడ్ చేసిన బిల్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమవుతుందని, నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. అనంతరం జంబడ రామచంద్ర రాజు డీకేటిని భూమి కోర్టు విషయమై చర్చించారు. ఎమ్మార్వో వెంకటరాయలు, ఎంపీడీవో ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ల వ్యవస్థలో అహర్నిషలు కష్టపడి ప్రజలకు పథకాలను అందించి ప్రభుత్వానికి అండగా ఉన్న గ్రామ వార్డు వాలంటీర్లకు అవార్డులు అందజేయాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా మంగళవారం బైరెడ్డిపల్లి మండలం, బెలుపల్లి పంచాయతి పట్నిపల్లి గ్రామంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గుడి వద్దనున్న కళ్యాణ మండపంలో బేలుపల్లి పంచాయతీ పరిధిలోని 13 మంది వాలంటీర్లకు కుప్పం నియోజకవర్గ ఎలక్షన్ అబ్జర్వర్, బైరెడ్డిపల్లి మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, ఎంపీడీఓ రాజేంద్ర బాలాజీ, సర్పంచ్ విసి వెంకటేష్, ఎంపీటీసీ భాస్కర్ కలిసి వాలంటీర్లకు కండువా కప్పి సేవా మిత్రా అవార్డును అందజేశారు. కిరణ్ కుమార్, భారతి, పార్వతమ్మ, అమతాజ్, మోహన, భారతి, జగదీష్, వెంకటలక్ష్మి, బేలుపల్లి పంచాయతీ వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు-అర్బన్: వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలోని 13,14వ సచివాలయాల్లో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను చిత్తూరు ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు సన్మానించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల పరిధిలోని ముత్తుకూరు ఉర్దూ పాఠశాల ఆవరణంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఏఎస్ఐ చంద్రబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వివరాల మేరకు... అందిన రహస్య సమాచారం మేరకు ఏఎస్ఐ సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేయగా నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1040 నగదు స్వాధీనం చేసుకున్నామని, వారిని రిమాండు నిమిత్తం పుంగనూరు కోర్టుకు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

సెంట్రింగ్ షీట్లు చోరీ చేసిన వ్యక్తి...

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచెర్ల క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం 25 సెంట్రీ షీట్లను చోరీ చేసుకుని వెళ్తున్న వ్యక్తిని రొంపిచెర్ల ఎస్ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారిని విచారించగా పీలేరు ఇందిరమ్మ కాలనీకి చెందిన షేక్ మస్తాన్ (46) అరెస్టు చేసి విచారించగా తిరుపతికి చెందిన మనోహర్ ఇద్దరు కలిసి ఏపీ 03 ఎక్స్ 9562 టాటా ఏసీ వాహనంలో 25 సెంట్రింగ్ సీట్లను చోరీ చేసి తరలిస్తుండగా ఎస్సై శ్రీనివాస్ అరెస్ట్ చేసి పీలేరు కోర్టులో హాజరు పరిచారు. ఈ సీట్ల విలువ రూ.25 వేలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళు వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-యాదమరి: మండలంలోని కాశిరాల గొల్లపల్లి ఉన్నత పాఠశాలలో 1991-92 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చదువులు నేర్పించిన గురువులను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత తమ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి గురువులను సత్కరించడం అపూర్వ ఘట్టమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, మల్లిక బేగం, రఘునాథరెడ్డి, మదన్ మోహన్, చంద్ర మోహన్, గణపతి, సురేష్, రెడ్డి ప్రసాద్, మోహన్ నాగరాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం మండలంలోని తుంబకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు వేసవి శిక్షణ తరగతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు వేసవి శిక్షణలో పాల్గొనాలని, శిక్షణలో ఆట, పాటలు వివిధ ఆకులతో ఆకతులు తయారు చేయడంలో నైపుణ్యత కనపరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రం పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాలనీ ఇళ్ల స్థలాల పరిశీలన

ప్రజాశక్తి-రొంపిచెర్ల: పంపిణీకి సిద్ధంగా ఉన్న జగనన్న కాలనీ ఇండ్ల స్థలాలను మంత్రి పెద్దిరెడ్డి పిఏ మునితుకారం మంగళవారం పరిశీలించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కషితో నిరుపేదల కోసం జగనన్న ఇళ్లను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుందని మంత్రి పిఏ మునితుకారం విలేకరుల సమావేశంలో తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, ఎంపిడిఒ రాజేంద్ర, పంచాయతీ సెక్రెటరీ రవిచంద్రబాబు, హౌసింగ్ ఏఈ, వైసీపీ నాయకులు కరీముల్లా, చిన్న నాగరాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S. No. 723 of 2022

Between:
N.K.Sujay ... Plaintiff
And :
N.V.Subramanyam ... Defendant

SUIT SUMMONS TO DEFENDANT

To
N.V.SUBRAMANYAM
S/o Late N.Venkatachalapathi,
R/at Door No.12/172,
Bazaar Street,
Chittoor Town and District

Sir,
Please take notice that the above suit filed on behalf of the plaintiff against you for recovery of the suit amount of Rs.5,38,999/- is posted to **30-06-2023** for your notice and you are hereby directed to appear on the day at 10-30 A.M before the above said court either in person or through an Advocate and raise your objections if any, Failing which the matter will be decreed in your absence.

Sd/- P.G.GOPI
Advocate for Plaintiff
Place : Chittoor Date : 24.05.2023

IN THE COURT OF THE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No. 702 of 2022
O.S. No. 723 of 2022

Between:
N.K.Sujay ...Petitioner/ Plaintiff
And :
N.V.Subramanyam ...Respondent/ Defendant

NOTICE TO RESPONDENT /DEFENDANT

To
N.V.SUBRAMANYAM
S/o Late N.Venkatachalapathi,
R/at Door No.12/172,Bazaar Street,
Chittoor Town and District

Sir, Please take notice that the above the above petition filed on behalf of the Petitioner/Plaintiff against you for attachment of the petition schedule property belonging to you before judgement and the said petition is posted to **30-06-2023** for your notice. you are hereby directed to appear on that day at 10.30 a.m before the above said court either in person or through an advcoate and raise your objections if any. Further you are directed to give third party security for the suit amount of Rs.5,38,999/- within 72 hours (3days) from the date of Publication, Failing which the Petition Schedule Property belonging to you will be attached by the Honourable Court and pass exparte orders in your absence

(Sd/- P.G.GOPI
Advocate for Petitioner/Plaintiff
Place : Chittoor Date : 24.05.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 309 OF 2022

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Chittoor
Rep., by its Legal Officer
..Disputant
And:
V. Venkatesh & others
..Opponents

SUMMONS TO OPPONENTS NO.1,2 and 6

To
1. V. Venkatesh, S/o Late V. Muni Venkatappa, Working as SG Teacher, MPP School, Kappalamatham, Gudupalli Mandal, Chittoor District, residing at Gudikotturu, PES Medical College Post, Gudipalli Mandal, Chittoor District.
2. C. Rama Krishna, S/o B. Chinna Buddappa, Working as SG Teacher, MPP School, K.B. Palli, Gudupalli Mandal, Chittoor District, residing at Settipalli Village, PES Medical College Post, Gudipalli Mandal, Chittoor District.
6. M. Chandra Sekhar, S/o M. Perumal, Working as School Assistant, Z.P. High School, Garigacheenepalli, Kuppam Mandal, Chittoor District, residing at N.R. PuramVillage and Post, S.R. Puram Mandal, Chittoor District.

Sir's,
Please take notice that the above case is posted to 17-06-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-06-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 17-06-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI